# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




వినయంలేని విద్య
సుగుణంలేని రూపం
ఉపయోగం కాని ధనం
శౌర్యంలేని ఆయుధం
ఆకలిలేని భోజనం
పరోపకారం చేయని జీవితం వ్యర్థం


తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | సోమవారం | 09.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం




# ది లీడర్ @పాలమూరు బిడ్డ



- అనుముల రేవంత్ రెడ్డి అనే నేను...అని...
- ఏడాది@సూపర్ సక్సెస్
- ఏడాది పాలన లో ఎన్నో సంస్కరణలు
- ఆర్థిక సంక్షోభం ఉన్నా ఆగని సంక్షేమం
- అవాంతరాలు సృష్టించిన అలుపెరగని పోరాటం
- అంతర్గత విభేదాలను అధిగమిస్తూ...
- అధిష్టానంతో అనునిత్యం ఆలోచనలు పంచుకుంటూ
- అందరిని మెప్పిస్తూ అడుగులు ముందుకు వేస్తూ
- హైడ్రాతో చరిత్ర తిరగరాసి.. ➤ అభివృద్ధే అంతిమ లక్ష్యం గా
- అనుకున్నది సాధించే దిశలో ... ➤ అన్ని సమస్యలపై అవగాహన కలిగి... ➤ అన్ని శాఖలను సమన్వయం చేస్తూ..
- నిత్యం నూతన ఆలోచనలతో .. ➤ భవిష్యత్ పై బోలెడు అవగాహన తో... ➤ తెలంగాణ భవితవ్యం పై భరోసా ఇస్తూ.
- ఓటమి ఎరుగని మేరుగ ధీరుడు. ➤ ప్రశంసలు అందుకుంటున్న పాలమూరు బిడ్డ ➤ అవిశ్రాంత శ్రామికుడిలా....

(చందు,సంపాదకులు)

హైదరాబాద్, ప్రజాభూమి

అలుపెరగని పోరాటం, అవిశ్రాంత కృషి అనునిత్యం ఆలోచన పరుడై అకుంఠిత దీక్ష,లక్ష సాధనలో ముందుకు సాగుతూ అధిష్టానం ఆశీస్సులతో దశాబ్ద కాలం తరువాత అంతరించి పోయిందన్న అవాకులు చెవాకుల మధ్య అధిష్టానం సైతం ఆచ్చర్య పడేలా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చే దిశగా అడుగులు వేసేందుకు అగ్రనాయకులతో ఆలోచనలు చేస్తూ అందరి మన్నలు పొందిన తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఏడాది పాలనపై అందిస్తున్న ప్రత్యేక కథనం ... నేడు ఒక శుభ దినం. తెలంగాణ తల్లి మెరిసిపోయే రోజు.ప్రజల కోసమే ప్రయాణం చేస్తూ ప్రత్యక్ష రాజకీయాలలో రాణించి మండల స్థాయి నుంచి మొదలైన రాజకీయ ప్రస్తానం లో నిత్యము ప్రజా పోరాటం లో ఉండి అనేక పోరాటాల మధ్య పాలమూరు బిడ్డ అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం పై సరిగ్గా ఏడాది క్రితం ఆసీనులయ్యాడు.రాష్ట్ర విభజన తరువాత బిఆర్ ఎస్ పాలన పది సంవత్సరాలు సాగింది.రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి పోయింది.మిగులు బడ్జెట్ నుండి లోటు బడ్జెట్ లోకి వచ్చింది. ఆయిన అరు గ్యారంటీలు అమలుకు అనేక ఇబ్బందులు ఉన్నా అవన్నీ అధిగ మించి అనుకున్న తడువుగా ఆర్టీసీ బస్సు,కల్యాణ లక్ష్మీ పథకాలను ప్రారంభించి అనుకున్నది చేస్తాడు అనిపించుకున్న మేరు మగ ధీరుడు మన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి. స్వాతంత్ర్యము సిద్ధించిన తరువాత ఎంతో మంది పాలకులు పాలన చేశారు. కానీ రేవంత్ రెడ్డి మార్క్ పాలన ఏమిటో ఏడాది లోనే చూపించి రాజకీయ కురువృద్ధులకు సైతం కర్రుకాచి వాత పెట్టినట్లుగా హైడ్రాను తీసుకొచ్చిహైదరాబాద్ ముఖ చిత్రాన్ని మార్చే దిశగా ముందుకు వెళ్ళగల గడం అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే చెల్లింది.నిత్య నూతన ఆలోచన లతో అనుమతులు లేని అంత్యంత విలువైన ఎత్తయిన భవనాలను ఎన్నో నేల మట్టం చేశారు.అక్కినేని తో మొదలై అనే క అక్రమ నిర్మాణాలను తొలగించడం అంటే అత్యంత సాహసో పేత నిర్ణయమే అని చెప్పాలి.వర్షం పడితే వణికి పోయి మురు గు నీటితో ముద్దయ్యే మహానగర సమస్య కు మూసి నది ప్రక్షా ళన ఒక్కటే పరిస్కారం అని ఆ దిశగా అడుగులు వేస్తూ అనేక సవాళ్లను అధిగ మించి అనుముల వేస్తున్న ఆడుగులకు అంద రూ నీరాజనాలు పడుతున్నారు.పాలకుడంటే ప్రజల కోసం ప్రజాసంక్షేమం కోసం పని చేయాలని ఆచరణలో చూపిస్తూ అనుముల రేవంత్‌రెడ్డి ఆలోచన చేయడం అందరి ని ఆశ్చర్య పరుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రె స్ ప్రభుత్వం గత ఏడాది కాలంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. ఇప్పటికే తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి మహాలక్ష్మి పథకాన్ని అందుబాటులోకి తీసుకురాగా, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందిస్తోంది.

## శుభవార్త చెప్పనున్న తెలంగాణా సర్కార్


500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను, రైతులకు రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని అందించి ప్రజాసంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం తమదని చెప్పే ప్రయత్నం చేస్తుం ది. ఇక ఈ క్రమంలోనే తాజాగా మరో శుభవార్త చెప్పేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. ఆ నిధుల విడుదలకు ఆర్థిక శాఖకు ఫైల్ ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా చేనేతల కు శు భవార్త చెబుతూ రేవంత్ ప్రభుత్వం చేనేత రుణమాఫీ పథకం అమలుకు రెడీ అయింది. నికోసం 58కోట్ల రూపాయలు అవసరమని గుర్తించిన ప్రభుత్వం నిధుల విడుదల కోసం ఆర్థిక శాఖకు ఫైల్ కూడా పంపించింది. చేనేతల రుణమాఫీ కోసం ఇప్పటికే చేనేత శాఖ ప్రతిపాదనలు రూ పొందించి ప్రభుత్వానికి పంపించిన క్రమంలో ఆర్థికశాఖ నుండి త్వరలోనే చేనేతల రుణ మాఫీకి గ్రీన్ సిగ్నల్ వస్తుందని భావిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 9వ తేదీన హైదరా బాద్లోని జాతీయ చేనేత సాంకేతిక సంస్థ ప్రారంభోత్సవంలో చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రుణమాఫీ పైన కసరత్తు ప్రారంభిం చిన చేనేత శాఖ ఈ మేరకు త్వరితగతిన చేనేతల రుణమాఫీ చేయాలని భావిస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులు చేనేత సంఘాలు వివిధ బ్యాంకులలో మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల నుంచి తీసుకున్న లోన్ల వివరాలను సేకరించి వాట న్నింటినీ పరిశీలించిన తర్వా త మొత్తం రుణమాఫీ 58.10 కోట్లు ఇవ్వడానికి రంగం సిద్ధం చేశా రు.ఆర్థిక శాఖ ఆమోదం వస్తే చేనేతలకు లబ్ది దీని ద్వారా మొత్తం 7250 మంది కార్మికులకు 40.10 కోట్ల రూపాయల వ్యక్తి గత లోన్లు 91 చేనేత సహకార సంఘాలకు 18 కోట్ల మీద ఉన్న లోన్లు తీర్చనున్నారు ఆర్థిక శాఖ ఆమోద లభించిన వెంటనే రుణమాఫీ ప్రక్రియను చేపట్టి చేనేతలకు తెలంగాణ ప్రభుత్వం చేయూతనిస్తుంది.




# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | సోమవారం | 09.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం




## గుండారం పూర్వపు విద్యార్థులు
# ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయం

- గుండారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన 9 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు
- అభినందించిన సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్



(ప్రజాభూమి బెజ్జంకి)

తాము విద్యాబుద్ధులు నేర్పిన గుండారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మ%శీ%డ్ల భాస్కర్ అన్నారు.గుండారంలో ఉన్నత పాఠశాలలో చదివిన 9 మంది జతనం రూపేష్,ఏ ఆర్ కానిస్టేబుల్ గౌరీ ప్రేమ్ నర్సింగ్, ఆఫీసర్ గుంటి సతీష్,సివిల్ కానిస్టేబుల్ కర్రావుల హర్షవర్ధన్,జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బొల్లి శివప్రసాద్,ఎస్జిటి ఉపాధ్యాయుడు గొడ్డటి అనిల్,ఏఈఈ అర్కాల రాజు, ఆర్మీ జిడి గొడ్డటీ చందు,బిఎస్ఎఫ్ బోప్పేన శ్రీకాంత్ టి ఎస్ ఎస్ పి లలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా ఆదివారం గుండారం ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి అందుబాటులో ఉన్న జతనం రూపేష్ గౌరీ ప్రేమ్ కర్రావుల హర్షవర్ధన్ బొల్లి శివప్రసాద్ గుంటి సతీష్ లను సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మ%శీ%డ్ల భాస్కర్ తనతో పాటు పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు రెడ్డి సుజన పొన్నం వనిత పాము చంద్రశేఖర్ ల తో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం హన్మ%శీ%డ్ల భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివి ఒకే పాఠశాల నుండి 9 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు తమ గ్రామానికి పేరు తీసుకువచ్చారని అన్నారు. ఇష్టంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని అన్నారు. తమ విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తే గురువుల ఆనందానికి అవధులు ఉండయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డి సుజన పొన్నం వనిత పాము చంద్రశేఖర్ ఉద్యోగం సాధించిన జతనం రూపేష్ గౌరీ ప్రేమ్ గుంటి సతీష్ కర్రవుల హర్షవర్ధన్ బొల్లి శివప్రసాద్ పూర్వపు విద్యార్థులు సాన వేణు సాన రమేష్ అర్కాల శ్రీకాంత్ గుంటి సంతోష్ రంగు శశిధర్ పండుగ రాజు అనుష తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధి రూ.360.02 కోట్లు మంజూరు చేయించా

- ఏడాది పాలనపై ప్రగతి నివేదిక విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

మానకొండూర్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం నుంచి వివిధ శాఖల ద్వారా 360 కోట్ల 2 లక్షల 80వేల రూపాయల నిధులను మంజూరు చేయించినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. చేపట్టిన పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రగతి నివేదికను ఆదివారం పత్రికలకు విడుదల చేశారు.

### ఎల్ఓసీల కింద రూ. 3.06 కోట్లు

ఎల్.ఓ.సీల కింద మానకొండూర్ మండలానికి రూ.63 లక్షలు, తిమ్మాపూర్ మండలానికి 34 లక్షల 65 వేలు, శంకరపట్నం మండలానికి 69 లక్షల 10వేలు, గన్నేరువరం మండలానికి 9 లక్షల 50వేలు, బెజ్జంకి మండలానికి 43 వేలు, ఇల్లంతకుంట మండలానికి 69లక్షల 28వేల రూపాయలు, ఇతర మండలాల చెందిన వారికి 17లక్షల 50వేల రూపాయలు వెరసి 3కోట్ల 6 లక్షల 5వేల రూపాయల నిధులు మంజూరు కాగా, లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశామని ఎమ్మెల్యే వివరించారు.

### సీఎంఆర్ఎఫ్ కింద రూ.7.30 కోట్లు

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మానకొండూర్ మండలానికి 1,60,85,500 రూపాయలు, తిమ్మాపూర్ మండలానికి 1,34,85,500, శంకరపట్నం మండలానికి 1,01,80,000, గన్నేరువరం మండలానికి 46,14,500, బెజ్జంకి మండలానికి 46,14,500, ఇల్లంతకుంట మండలానికి 1,20,54,000, ఇతర మండలాల వారికి 1,20,54,000 వెరసి మొత్తం నియోజకవర్గానికి 7కోట్ల 30 లక్షల 88వేల రూపాయలు మంజూరైనట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.

### కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ కింద రూ. 5.37 కోట్లు

కళ్యాణలక్ష్మీ-షాదీ ముబారక్ కింద మానకొండూర్ మండలానికి 1,71,19,836 రూపాయలు, తిమ్మాపూర్ మండలానికి 1,14, 13,224, శంకరపట్నం మండలానికి 74,08,854 గన్నేరువరం మండలానికి 83,09,628, బెజ్జంకి మండలానికి 50, 05,800, ఇల్లంతకుంట మండలానికి 45,05,220 రూపాయలు మొత్తం నియోజకవర్గానికి 5కోట్ల 37 లక్షల 62వేల 292 రూపాయలు మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు.

### ఇతర నిధుల నుంచి రూ. 123.11 కోట్లు

ఇతర నిధుల నుంచి మానకొండూర్ మండలానికి 13, 03, 90,000 రూపాయలు, తిమ్మాపూర్ మండలానికి 7,61, 50, 000, శంకరపట్నం మండలానికి 5,92,50,000 గన్నేరువరం మండలానికి 81,29,70,000,బెజ్జంకి మండలానికి 7,51,75, 000 ఇల్లంతకుంట మండలానికి 7,72,25,000 రూపాయలు వెరసి మొత్తం నియోజకవర్గానికి 123 కోట్ల 11 లక్షల 60వేల రూపాయలు మంజూరయ్యాయని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.

### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కు రూ.220 కోట్లు

తిమ్మాపూర్ మండలం యాదవులపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కోసం 220 కోట్లు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. అంతేకాకుండా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సంబంధించి 81 కాంపోనెంట్స్ కు 79,26,000 రూపాయలు, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కింద 58 పాఠశాలలకు 37,40,028 రూపాయులు మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేత



ప్రజాభూమి తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన దీకొండ రామకృష్ణ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించిన మొగిలిపాలెం మాజీ సర్పంచ్ సుస్మిత రమణారెడ్డి తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డిఅనంతరం మండలంలోని మొగిలి పాలెం గ్రామంలో ఇటీవల మరణించిన లింగాల మల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి 14 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించిన గ్రామ కాంగ్రెస్ కమిటీ మరియు సభ్యులు ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండలం అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు చెన్నబోయిన రవి, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జొన్నగడ్డల లింగయ్య ,గ్రామ యూత్ అధ్యక్షులు జక్కుల శ్రీనివాస్, న్యాలము భానుచందర్, పాశం సత్యనారాయణరెడ్డి, కంది శ్రీనివాసరెడ్డి, కొరకండ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క మొండయ్య, చిన్నబోయిన స్వామి, అబ్దుల్ రజాక్, గ్రామ యూత్ అధ్యక్షులు జక్కుల శ్రీనివాస్, సారంగపాణి, నాంచారి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు



## రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాభూమి ప్రతినిధి,శంకరపట్నం :



మండల పరిధిలోని మెట్ పల్లి గ్రామంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెడ్డి కుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా మాడ రవీందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా మందాడి శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా పాకాల రాజిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా లింగాల సంజీవరెడ్డి, కాసుగంటి చంద్రారెడ్డి, మాడ శ్రీకాంత్ రెడ్డి, వంగల సురేష్ రెడ్డి, నాగేల్లి తిరుపతిరెడ్డి, మందాడి రాజిరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మోడల్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సంఘంలోని సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానని అదేవిధంగా అగ్రవర్ణంలో పుట్టిన పేదల సమస్యలను ప్రభుత్వానికి తెలిపి సంక్షేమ పథకాలను అందే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ ఎన్నికల్లో గ్రామ రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

ప్రజాభూమి ప్రతినిధి, తిమ్మాపూర్



తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన దీకొండ రామకృష్ణఇటీవల మరణించగా బాధిత కుటుంబాన్ని ఆదివారం మొగిలిపాలెం మాజీ సర్పంచ్ సుస్మిత రమణారెడ్డి తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి పరామర్శించి రూ. 5 వేల ఆర్థికసాయం అందించారు. అనంతరం మొగిలి పాలెం గ్రామంలో ఇటీవల మరణించిన లింగాల మల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి రూ.14 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండలం అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు చెన్నబోయిన రవి, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జొన్నగడ్డల లింగయ్య ,గ్రామ యూత్ అధ్యక్షులు జక్కుల శ్రీనివాస్, న్యాలము భానుచందర్, పాశం సత్యనారాయణరెడ్డి, కంది శ్రీనివాసరెడ్డి, కొరకండ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క మొండయ్య, చిన్నబోయిన స్వామి, అబ్దుల్ రజాక్, గ్రామ యూత్ అధ్యక్షులు జక్కుల శ్రీనివాస్, సారంగపాణి, నాంచారి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



### ఇథనాల్ ఫ్యాక్టరీలను వెంటనే రద్దు చేయించి,
# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

- చాతవేణి మహేష్,బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు బెజ్జంకి



(ప్రజాభూమి బెజ్జంకి)

బెజ్జంకి మండల కేంద్రంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు చాతవేణి మహేష్ యాదవ్ సమావేశంలో మాట్లాడుతూ నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ లోని ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేసిన విధంగా,బెజ్జంకి మండలంలో ఏర్పాటు చేస్తున్న ఇథానల్ ఫ్యాక్టరీలను కూడా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లగచర్లలో కూడా ఫార్మా కంపెనీకి సేకరిస్తున్న భూమి విషయంలో కూడా ప్రభుత్వం వెనక్కి తగ్గింది, మరి మండలంలో నిర్మాణం అవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీల పై స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపాలని తెలిపారు.ఈ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల మండలంలోని 12, 13 గ్రామాలకు ముప్పు ఉన్నందున మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే, మంత్రుల పై ఒత్తిడి తెచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి,అనుమతులు రద్దు చేసే విధంగా ఇక్కడినాయకులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని పరిశ్రమల ఏర్పాటును యాజమాన్యం చేస్తున్న పనులను వెంటనే రద్దు చేసుకోవాలని, పచ్చని పొలాల మధ్యలో వ్యవసాయం చేసుకునే భూముల్లో ఇలాంటి హానికర పరిశ్రమ నిర్మాణం కు కాంగ్రెస్ నాయకులు ఇసుక, మట్టి, మెటీరియల్ ను రవాణా చేసి, సహకరిస్తూ, మొసలి కన్నీరు కార్చడం ఆపాలని, ప్రజలు అందరూ అన్ని గమనిస్తున్నారని అన్నారు. కొన్ని నెలలుగా గుగ్గిళ్ల, తిమ్మాయ్యపల్లి, నరసింహలపల్లి, పోతారం గ్రామాల ప్రజలు పోరాటాలు చేస్తున్న పట్టించుకోవడం లేదని, రైతులు ఆందోళన చెందుతున్న, ఫ్యాక్టరీ యాజమాన్యం మాత్రం పనులు ఆపకుండా పూర్తి చేస్తుండడం అత్యంత దారుణం, మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు స్పందించి ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దుకై ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు చేసి రద్దుకు తోడ్పడాలని మహేష్ కోరారు.

### ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయమంటే
# ప్రతిపక్షాల పైన విమర్శలా....!

- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కనగండ్ల తిరుపతి



(ప్రజాభూమి బెజ్జంకి)

గత ప్రభుత్వమే అనుమతులు ఇచ్చింది అని ఇప్పటి కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారని,వాస్తవానికి ఒక ఇండస్ట్రీ అనుమతి ఇవ్వడానికి ఇక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులకు ఎలాంటి సంబంధం ఉండవని గతంలో తెలంగాణ డెవలప్ కావాలన్న ఉద్దేశంతో సింగల్ విండో అనుమతులు అధికారులు ఇవ్వడం జరిగిందని,ఫ్యాక్టరీ కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజస్థాన్ నాయకుడిదని అట్టి ఫ్యాక్టరీతో ఇక్కడ ఉన్న నాయకులకు సంబంధాలేంటో ప్రజలకు తెలియజేయాలని,నిర్మల్ లో రద్దు చేసినట్టు ఇక్కడ కూడా ఫ్యాక్టరీ రద్దు చేయాలని లేదంటే మరో ఉద్యమం తలెత్తుతుందని హెచ్చరించారు,నాయకుల కనుసైగల్లోనే ఇక్కడ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని,గత సంవత్సరం ఎన్నికల్లో భాగంగా గుగ్గిలకు ప్రచారానికి వెళ్లిన నాయకులు ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేపిస్తానని చెప్పి,పోలీస్ ప్రహారాలో ఫ్యాక్టరీ పనులు ప్రారంభం చేసి ఇప్పుడు ఎందుకు ఆ మాటను తప్పుతున్నారో,ప్రజలు కాలుష్యంలో కొట్టుమిట్టాడిన కూడా రద్దు చేయట్లేదు అని,పోరాటం అనేది బిఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని తెలంగాణ కోసం 14 సంవత్సరాలు పోరాటం చేసినం,ఫ్యాక్టరీ రద్దు చేయడం కోసం ప్రజల తరఫున పోరాటం చేస్తామని,ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడి ప్రభుత్వం వెంటనే అనుమతులు రద్దుచేసి ప్రజలను కాపాడవల్సిందిగా కోరారు.

## ఎమ్మార్పిఎస్ అధ్యక్షునికి ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన అలవాల సంపత్ ను న్యాయవాది,బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి శాలువాతో సన్మానం చేసి, మిఠాయిల పంపిణి నిర్వహించారు.ఆదివారం రామక్రిష్ణకాలనీ లోని బీజేపీ మండల అధ్యక్షుని నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామంలోని కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్స్ జారీచేసి మాదిగ జాతికి న్యాయం చేసేలా పోరాడేందుకు ఎల్లవేళలా సహకరిస్తానని పేర్కొన్నారు.30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మంద కృష్ణ పోరాటానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఊరట కల్పించిందని పేర్కొన్నారు.జాతి ప్రయోజనాల దృష్ట్యా సహకరించిన పార్టీలకు ప్రజలు మద్దతుగా ఉండాలని కోరారు.మండల వ్యాప్తంగా ఎమ్మార్పిఎస్ కమిటీలను బలోపేతం చేసి,ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పలాలకోసం పోరాడాలని అన్నారు. ఎమ్మార్పిఎస్ ముఖ్య నాయకులు అలవాల అనిల్, దావు అనిల్, రమేష్,శ్రీనివాస్,తడ్కపల్లి సాయి,వంశీ,అజయ్, సంపత్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దుమ్ము లేస్తోంది పట్టించుకోరా

ప్రజాభూమి ప్రతినిధి
వేములవాడ రూరల్



వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి గ్రామంలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. అయితే ఈ నిర్మాణ పనులతో దుమ్ము లేస్తోందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. దుమ్ము, ధూళితో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అలాగే ప్రయాణించే వాలు వాహనంలో వెలతపుడు దుమ్ము కంట్లో పడి దారి తాపే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. దుమ్ము లేవకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన రెడ్డి ఐక్యవేదిక నేతలు



ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల రెడ్డి సంఘము ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ నవాబుపేట గ్రామానికి చెందిన కాంతాల మహిపాల్ రెడ్డి మాతృమూర్తి పుష్పలత అనారోగ్య కారణంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని,ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందిన కూతురు శ్రీపతి రెడ్డి కుటుంబాన్ని రెడ్డి ఐక్యవేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి, రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో పరామర్శించారు.వారి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్నికల్పించాలని కోరారు.ఈ పరామర్శలో రెడ్డి ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి,చిగురుమామిడి మండల రెడ్డి ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు వంటకాల సంపత్ రెడ్డి,మండల రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,మండల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి కొండాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సంధి రాజిరెడ్డి,నవాబుపేట గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు కూతురు సంపత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, నందికొండ మల్లారెడ్డి,జంగా రాజిరెడ్డి, కాంతల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చాకలి బాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాకలి రాజశేఖర్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును షేక్ అంకుస్బి కి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలనర్సయ్య,రమేష్, ఉమేష్, శ్రీను,స్వామి, నర్సయ్య, మినుప దేవరాజు,బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో జనసేన రాష్ట్ర ఇంచార్జి శంకర్ గౌడ్ ఘన పర్యటన

- ఘన స్వాగతం పలికిన నేతలు



ప్రజాభూమి ప్రతినిధి, మంచిర్యాల

జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ నేమురి శంకర్ గౌడ్ ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణానికి విచ్చేసిన సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవుల సాగర్, ఆదిలాబాద్ జిల్లా నాయకులు, పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ మాయా రమేష్ లు ఘనస్వాగతం పలికారు. సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారితో సమావేశమై, పలు విషయాలపై చర్చించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసి, పార్టీని జనంలోకి తీసుకువెళ్లాలని సూచించారు. అదేవిధంగా వచ్చే గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ తదితర ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన ఆర్గనైజింగ్ కార్యదర్శి సిద్ధు, జిల్లా నాయకులు నల్లతీగల మహేష్, ఆవుల శ్రావణ్, అసది సురేష్, మజీద్, జగన్ లు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

ప్రజాభూమి ప్రతినిధి, మంచిర్యాల



అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా తగు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఆదివారం ప్రకటనలో సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 315 వరిధాన్యం కొనుగోల కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, 14 కోట్ల 31లక్షల రూపాయల నగదును సంబంధిత 936 రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 315 కొనుగోలు కేంద్రాలతో 13380.200 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 2023.080 మెట్రిక్ టన్నులు సన్నరకం ధాన్యం ఉందని, జిల్లాలో 14 రైస్ మిల్లులకు సిఎంఆర్ అనుమతులు జారీ చేయడం జరిగిందన్నారు.

# తెలంగాణ ఉద్యమాన్ని సిరిసిల్ల ప్రాంతానికి పరిచయం చేసింది కేకే మహేందర్ రెడ్డి

- కేకే గురించి మాట్లాడేటప్పుడు ఒకసారి ఆత్మ విమర్శన చేసుకోండి
- ఓటమితో కూడా ప్రజల కష్టాన్ని తీరుస్తున్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్

ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యూ ఐ నాయకుల ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నిన్న, మొన్న ప్రెస్ మీట్ లు పెడుతున్న బీఆర్ఎస్ నాయకులు కేకే మహేందర్ రెడ్డి గురించి మాట్లాడే ముందు ఒకసారి ఆత్మ విమర్శన చేసుకోవాలని,తెలంగాణ ఉద్యమకారుడు అంటేనే కేక మహేందర్ రెడ్డి అని,తెలంగాణ ఉద్యమాన్ని సిరిసిల్ల ప్రాంతానికి పరిచయం చేసింది కేకే మహేందర్ రెడ్డి అని అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఆగన్న, భోగన్న,రామన్న లేదని,తెలంగాణ ఉద్యమాన్ని సిరిసిల్ల ప్రాంతంలో ఉవ్వెత్తున తీసుకెళ్లింది కేకే మహేందర్ రెడ్డి అని సిరిసిల్ల ప్రజలకు తెలంగాణ రాష్టానికి తెలుసన్నారు.నిన్న మొన్న ప్రెస్ మీట్ లు పెడుతున్న బీఆర్ఎస్ నాయకులకు కొంతమందికి తెలుసు సిరిసిల్ల ప్రాంతంలో కేకే మహేందర్ రెడ్డి ఓటమిపాలైన గాని సిరిసిల్ల ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రజల కష్టాన్ని దగ్గరుండి తీరుస్తున్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి అని అన్నారు.సిరిసిల్ల ప్రాంతంలో చేనేత కార్మికులకు 300 కోట్ల బకాయిలు పెట్టింది కేటీఆర్ అని,కానీ సిరిసిల్ల చేనేత కార్మికులు కేకే మహేందర్ రెడ్డికి తమ బాధ వివరించగానే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి 300 కోట్ల బకాయిని చెల్లించిన ఘనత కేకే మహేందర్ రెడ్డిది అని అన్నారు.2023 ఎలక్షన్ లో కేటీర్ వారానికి రెండు రోజులు సిరిసిల్ల లోనే ఉంటా అన్న వ్యక్తి ఆరు నెలలకు ఒకసారి కూడా సిరిసిల్ల ప్రాంతానికి వస్తలేడు ఏడ ఉంటుందో మాకు తెలుస్తలేదని అన్నారు.తోట ఆగయ్య ఎల్లారెడ్డిపేట మండలంలో ఆ కాలంలో ఎస్సీల గురించి ఒక కులాన్ని పట్టుకొని ఏ పదజాలం తో మాట్లాడిండో సిరిసిల్ల ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు.నిన్న మొన్న ప్రెస్ మీట్ పెట్టిన వాళ్లు మాట్లాడుతున్నారు మీటింగ్ పెట్టుడు, గ్రూపులో పెట్టుడు,స్టేటస్లు పెడుతున్నారు అని,మరి మీరు మీటింగ్లు పెట్టినపుడు మీ ఫోన్ లను ఏం చేస్తారని అన్నారు.మీ పార్టీలో మీకు విలువ లేదని మాకు తెలుసు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి వ్యక్తిగతంగా మాట్లాడితే మర్యాదగా ఉండదన్నారు.మీ పార్టీ ఆఫీసులో అంతర్గతంగా ఏం మాట్లాడుకుంటున్నారో మాకు తెలుసు ఇంకొకసారి కాంగ్రెస్ పార్టీ గురించి గానీ, పార్టీ నాయకుల గురించి, కేకే మహేందర్ రెడ్డి గురించి మాట్లాడితే మర్యాద దక్కదు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడండి అని యూత్ కాంగ్రెస్ తరపున, ఎన్ ఎస్ యూ ఐ తరపున హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రంజాన్ నరేష్,ఎన్ ఎస్ యూ ఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను,మాజీ వార్డ్ సభ్యులు సారుగు వెంకటేష్,కోటూరి నవీన్,దాప మహేష్,సురేష్,రాహుల్, అజయ,శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

- మల్లేష్ కుటుంబానికి అండగా ఆటో కార్మిక సేవా సమితి

ప్రజాభూమి ప్రతినిధి, మంచిర్యాల



ఆపదలో అండగా నిలిచిన ఆటో కార్మికులుపట్టణ మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన సునార్కర్ మల్లేష్ గత 5 నెలల క్రితం ప్రమాద వశాత్తు గాయపడి, పేదరికంతో బాధపడుతున్న మల్లేష్ కుటుంబానికి ఆటో కార్మిక సేవ సమితి అండగా నిలిచింది. శాంతి నగర్ లోని మల్లేష్ స్వగృహంలో ఆదివారం సేవా సమితి ఆధ్వర్యంలో మల్లేష్ కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆటో సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ మాట్లాడుతూ, మల్లేష్ గత 5 నెలల క్రితం ప్రమాదవశాత్తు మెడ నరాలకు దెబ్బ తగలడంతో కాలు, చెయ్యి వెన్నుపూసకు గాయాలు కావడంతో అతని కుటుంబం పేదరికంతో జీవనం కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గుడికందుల ఓదెలు మల్లేష్ కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం వెయ్యి రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు నజర్ దుర్గం రవి, సూరం శ్రీనివాస్, బుక్కల సంతోష్, చప్పరి లచ్చన్న, కొత్తపల్లి రాజు, సముద్రాల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, దుర్గం రవి, బొల్లు రవి, కొప్పుల సంజీవ్, ఈదులపురం రాజు, ఎలవందుల శ్రీనివాస్, భూపాలు చంద్రన్న, సట్టు నారాయణ, రాసకట్ల దుర్గాప్రసాద్ లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ విజన్‌తో పేదల కళ్లల్లో వెలుగులు

పెద్దపల్లి రూరల్ : ,ప్రజాభూమి



ఎందరో పేదలు కంటికి వైద్యం చేయించుకునే స్తోమత లేక కంటి చూపు కోల్పోతున్నారు. అలాంటి వారికి లయన్స్ క్లబ్ విజన్ కేర్ బాసటగా నిలుస్తోందనడంలో సందేహం లేదు. కంటి చూపు కల్పించడంలో పేదలకు విజన్ కేర్ సేవలు అందజేస్తోంది.మారు మూల పల్లెలు, తండాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నారు. అవసరమున్నవారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేసి, కంటి అద్దాలు సైతం పంపిణీ చేసి పేదల కళ్లల్లో విజన్ కేర్ వెలుగులు నింపుతోంది.2021 నుంచి సేవలు2021 లయన్స్ క్లబ్ స్థాపించడంలో కట్కూరి సత్యనారాయణ కీలక భూమిక పోషించారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆస్పత్రి, బెల్లంపల్లి లయన్స్ క్లబ్ కంటి ఆస్పత్రి, చల్మెడ ఆనంద రావు ఆస్పత్రుల్లో నేత్ర శస్త్ర చికిత్సలు చేసి కంటి చూపు ప్రసాదించారు. ఆపరేషన్ చేసిన ఆస్పత్రులకు పారితోషికంగా రెండు వేల రూపాయల చొప్పున డిస్ట్రిక్ట్ బ్లైండ్నెస్ కంట్రోల్ సొసైటీ చెల్లిస్తుంది. రోగుల నుంచి ఎలాంటి ఫీజు వసూళ్లు చేయకుండా రవాణా, భోజన వసతులు కల్పిస్తున్నారు.ఇలా అంది స్తున్న సేవలు ఈ దిగువ ఆస్పత్రిల్లో లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ దిగువ వివరించిన ప్రకారం పేదలకు సేవలు అందిస్తున్నారు. అవసరమైన వారికి దాతల సహకారంతో ఆపరేషన్లు, కంటి అద్దాలు అందిస్తామని, తమ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తా గౌడ్ కోరారు.ప్రతి రోజూ మంథనిలో నేత్ర సహాయకులు పూదరి దత్తా గౌడ్, లక్షెట్టిపేటలో నేత్ర సహాయకులు సయ్యద్ ఇలియాస్, బుద్దార్తి సతీష్ కుమార్ ప్రతి సోమవారం జమ్మికుంటలో షాకీర్, ప్రతి మంగళవారం పరకాలలో మాదాసు లావణ్య, ప్రతి బుధవారం కోరుట్లలో ముబీన్, ప్రతి గురువారం పెద్దపల్లిలో అబ్దుల్ వాసే, ప్రతి శుక్రవారం నిర్మల్ ఖానాపూర్ లో బొగే సాయి నిఖిల్, ప్రతి శనివారం ఆసిఫాబాద్ లో ఆకుల మల్లేష్, ప్రతి ఆదివారం కరీంనగర్ కొత్తపల్లిలో నేత్ర సహాయకులు మాదర్ ఖాన్ 62,345 మందికి కంటి పరీక్షలులయన్స్ క్లబ్ విజన్ కేర్ ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్ జిల్లాల్లో సేవలు అందిస్తున్నారు.

## రక్తదానం చేసిన సింగరేణి కార్మికులు



ప్రజాభూమి ప్రతినిధి, మంచిర్యాల

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇండియన్ రెడ్ క్రాస్ రక్త నిధి కేంద్రంలో రహీం బ్లడ్ ఆర్గనైజర్ అబ్దుల్లా రహీం ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులు పొన్నాల కిరణ్, కారం రాకేష్, ఎం లక్ష్మణ్, క్రాంతి లు ఆదివారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి మూడు నెలలకోసారి తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు, గర్భిణీ స్త్రీల ప్రాణ రక్షణ కొరకు అమూల్యమైన రక్తాన్ని రక్తదానం చేయించడంతోపాటు, మిత్రులకు, సమాజానికి ప్రతి వ్యక్తికి రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా వారు సేవలను అభినందిస్తూ, బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ సూపర్వైజర్ మాధవి, టెక్నీషియన్ సుజాత లు పాల్గొన్నారు.

## కురిసిన వర్షం.. తడిసిన ధాన్యం



బెల్లంపల్లి ప్రజాభూమి

బెల్లంపల్లి నియోజకవర్గం లో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకుంటూ రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆరుకాలం కష్టపడి చేతికి వచ్చిన పంట వర్షం పాలు కావడంతో రైతులంతా గుండెలు బాదుకుంటున్నారు. ఎన్నో అప్పులు తెచ్చి పంట చేతికొచ్చాక ఆనందంగా ఉందామనుకుంటే ఈ అకాల వర్షం అపార నష్టాన్ని మిగిల్చింది.కురిసిన వర్షాలకు వడ్లు తడవడంతో వాటిని ఆరబెట్టుకుంటూ, మరి కొంతమంది రైతులు అందులోని నీటిని పారపోస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం స్పందించి తమకు తగిన న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# బహుజన జ్ఞాన జాతరను విజయవంతం చేయండి

ప్రజాభూమి ప్రతినిధి, మంచిర్యాల



జిల్లాలోని కోటపల్లి మండలం బోరంపల్లి గ్రామంలో నిర్వహించు 5వ బహుజన జ్ఞాన జాతరకు ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జ్ఞాన జాతర వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనవరి 1, 1818న మూడు రోజుల భీమా కోరేగం యుద్ధంలో విజయం పొంది ఎంతో స్ఫూర్తినిచ్చిన రోజును శౌర్య దివాస్ గా జరుపుకుంటున్నామని తెలిపారు. అదే రోజు సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే దంపతులు మొట్టమొదటిసారిగా మహిళల కోసం విద్యాలయం ప్రారంభించి, విద్యను ప్రాతినిధ్య హక్కుగా ప్రకటించారని, జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించి, బోరంపల్లి గ్రామంలో గత ఐదు సంవత్సరాలు నుంచి బహుజనల జ్ఞాన జాతరను నిర్వహిస్తున్నామన్నారు. జాతరకు భీమా కోరేగం స్థూపం రూపకర్త గోమాస సారయ్య హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షుడు గోమాస రాజసమ్ములు, ఉపాధ్యక్షులు కొండగుర్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి దాగం వొలి హైదర్, ప్రచార కార్యదర్శి గోమాస రాజబాపు, కమిటీ సభ్యులు జాడి రాజసమ్ములు, దుర్గం తిరుమలరాజు, జాడి తిరుపతి, గణేష్, మధుకర్, దుర్గం సుష్మ, గోమాస సందీప్, కొండగుర్ల రజనీకాంత్, సమత సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం సిద్ధార్థ్ రాంమూర్తి, నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్, తెలంగాణ నేతకాని మహార్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం ఎల్లయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి డూర్కె మోహన్, నేతకాని సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం స్వామి, బొడ్డెంకి చందు, బోస్, కనకరాజు, జయరాజు, ఎంపీపీ రాజమల్లు, కుమ్మరి మల్లయ్య లు పాల్గొన్నారు.